TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 8490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 75 గురువారం, ఏప్రిల్ 09, 2026, పేజీలు - 08 వెల : 4/-

### ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు..

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది.కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది.రాజస్థాన్‌లో



హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ

కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# ఆ నిధులన్నీ వారికే

## : సీఎం రేవంత్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, ఏప్రిల్ 8 :**సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు.తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు.విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంద న్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయి ంచాలన్నారు .సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన తెలిపారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది

**హైదరాబాద్, ఏప్రిల్ 8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ



సందర్భంగా కవిత మాట్లాడారు.

కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.

### కాళేశ్వరం, దేవాదుల మోటార్లను కావాలనే పాడు చేస్తున్నారా..

# మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 8 :**కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంపల్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? లేక కావాలనే చేస్తున్న కుట్రనా? అని నిలదీశారు.భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు.

### రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

# హైడ్రాకు మంద కృష్ణ మాదిగ వార్నింగ్



**సంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 8 :** హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు.ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అన్నారు.

# బెంగాల్ ఎన్నికలు... మమతా బెనర్జీ నామినేషన్

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్ నుంచి టీఎంసీ అభ్యర్థిగా బుధవారంనాడు నామినేషన్ వేశారు. పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు ఆమె వెంట హాజరయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని తన నివాసం నుంచి అలీపోర్ సర్వే బిల్డింగ్ వరకూ మమతాబెనర్జీ రోడ్‌షో నిర్వహించారు. ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా నిలబడిన ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముం ుకు కదిలారు.నా జీవితం ఇక్కడి నుంచే మొదలైంది..నామినేషన్ పత్రాల సమర్పణ అనంతరం మమతా బెనర్జీ మాట్లాడుతూ, తాను పుట్టింది, పెరిగింది భవానీపూర్‌లోనేనని, తన జీవితంలో ప్రతీదీ ఇక్కడి నుంచే ప్రారంభమైందని చెప్పారు.



భవనాపూర్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు టీఎంసీకి ఓటు వేయాలని కోరారు. 294 సీట్లలోనూ పార్టీ అభ్యర్థులను గెలిపించి అతిపెద్ద విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల జాబితాలో అనేక మంది పేర్లను తొలగించడం తనకు బాధ కలిగిస్తోందని, ఓటర్ల తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో అర్థం కావడం లేదని అన్నారు. దీనికి వ్యతిరేకంగా మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారుమమత వెర్సస్ సువేందుభవానీపూర్ నియోజవర్గం నుంచి మమతా బెనర్జీ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. నాలుగోసారి పోటీలో ఉన్న మమతా బెనర్జీపై బీజేపీ తమ అభ్యర్థిగా సువేందు అధికారిని పోటీలోకి దింపింది. 294 మంది సభ్యుల పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

### ఆ దేశాలపై 50 శాతం టారిఫ్ లు ..

# ట్రంప్ మళ్లీ మొదలెట్టేశాడు బాబోయ్



**అమెరికా:** దాదాపు 40 రోజులుగా పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంలో ఎట్టకే లకు ముం దడుగు పడింది. ఇరాన్-అమెరికా మధ్య తా జాగా కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఇరాన్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల గడువు ఇచ్చారు. ఇక కాల్పుల విరమణకు అంగీకరించిన ఇరాన్.. తాము ప్రతిపాదించిన 10 పాయింట్ల ప్రణాళికను అమెరికా ఆమోదించిందని పేర్కొంది. అటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణ ఒప్పందానికి ఓకే చెప్పింది. ఇక ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజుగా అభివర్ణించారు.అయితే తాజాగా ఇరాన్ తో కాల్పుల విరమణ అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వార్నింగ్ ఇచ్చారు. ఏ దేశమైనా ఇరాన్ కు మిలిటరీ ఆయుధాలు సరఫరా చేస్తే ఆ దేశాలపై 50 శాతం టారిఫ్ లు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశాలపై టారిఫ్ లు ఎలాంటి అనుమానం లేకుండా తక్షణమే అమల్లోకి వస్తాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్- అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం." ఏదైనా దేశం ఇరాన్ కు మిలిటరీ ఆయుధాలు సరఫరా చేస్తే ఆ దేశంపై తక్షణమే 50 శాతం టారిఫ్ లు అమల్లోకి వస్తాయి. ఆ దేశం నుంచి అమెరికాకు వచ్చే అన్ని రకాల ఉత్పత్తులపై టారిఫ్ లు విధిస్తాం" అని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం చేశారు.

# అమరావతికి కేంద్రం మరో భారీ గుడ్ న్యూస్

**అమరావతి:**ఏపీకి కేంద్రం నుంచి మరో గుడ్ న్యూస్ అందింది. అమరావతి కేంద్రంగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అమరా వతికి చట్టబద్ధత కల్పించిన కేంద్రం.. ఇప్పుడు రాజధాని కేంద్రంగా రూ 2,534 కోట్ల ప్రాజెక్టు కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి అధికారికంగా సమాచారం అందుతోంది. వచ్చే వారం జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయానికి సంబంధించి ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం ద్వారా అమరావతికి కొత్త రూపు రానుంది.

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు క్లియరెన్స్ కోసం తుది కసరత్తు జరుగుతోంది. గతంలోనే ఈ ప్రతి పాదనల పైన ప్రాథమికంగా చర్చ జరిగింది. ఇప్పుడు ఆమోదం దిశగా వేగంగా కేంద్రంలో అడుగు లు పడుతున్నాయి. కాగా.. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్




నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది.

అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలుఇక, ఈ భారీ ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు పైన ప్రాథమిక చర్చల సమయంలోనే అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయా ల ఏర్పాటుకు కేటాయించారు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ అవకాశం కనిపిస్తోంది.

# నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి**

**నమస్తే భారత్ :-తొర్రూరు**
బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేనారెడ్డిలు బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన పులుగుజ్జా అనూష(25),ఎర్రబోయిన లింగయ్య(90),బొంత రాజు(30)లు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం మూడు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యం, ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున రూ.9 వేల రూపాయలు నగదు అందజేశారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.పేద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సదాకర్,మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు.వెన్నెం.సోమిరెడ్డి,హరిపరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,1వ వార్డు మెంబెర్ తోట అశోక్,4,6వ వార్డు సభ్యులు రామగిరి రమ సురేష్, వల్లపు సైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకటరెడ్డి,చిరబోయిన కృష్ణ యాదవ్, వల్లపు.రాఘవులు లింగన్న,పనికర కొమురయ్య,దాసరి సాగర్, మహంకాల సంపత్, శనిగరం శివశంకర్,వెంకన్న, మురళి,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గద్దల పరశురాములు,గ్రామ యూత్ అధ్యక్షులు గద్దల మధుకర్, వెంకన్న,లింగన్న,నాగన్న ,ప్రశాంత్.ముకేశ్, మురేష్,సాగర్, రామకృష్ణ,యర్రం రాజు యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ

**సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**







**నమస్తే భారర్ షాద్ నగర్ ఏప్రిల్ 08:**రంగారెడ్డి జిల్లా.గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్ పి విఅనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డి ఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హే చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

**- కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఒక రౌండ్ టోపీ,కళ్ళజోడు,ఒక వాటర్ బాటిల్, 30 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గురించి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధులపరంగానైనా, వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మాతృత్వ రక్షణపై అవగాహన సదస్సు



**నమస్తే భారత్ :-మరిపెడ**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ )లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'మదర్ హుడ్' (మాతృత్వం) అంశంపై గర్భిణీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయం నుండి ప్రసవం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందని, ఏప్రిల్ 11 వరకు ఆరోగ్య అంశాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్, కాల్షియం మాత్రలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు జరుగుతాయని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, పి.హెచ్.ఎన్.ఓ మంగమ్మ, సూపర్ వైజర్ ఆచార్యులు, స్టాఫ్ నర్సులు పద్మ, చైతన్య, ఏ.ఎన్.ఎంలు ఝాన్సీ, నాగమణి, ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 3వ ర్యాంక్ సాధించి గాంధీ వైద్య కళాశాలలో.యం స్ సీటు పొందిన డా. రాజ్ కుమార్ జాదవ్ కు సన్మానం

**- మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు.సామాజిక ఉద్యమ నాయకులు ఐనాల పరశురాములు**




**నమస్తే భారత్ :-మరిపెడ** సమాజ సేవతో పాటు విద్యలోనూ ప్రతిభ కనబరుస్తూ ఈతరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువ వైద్య అధికారి డా. రాజ్ కుమార్ జాదవ్ మరో విశిష్ట విజయాన్ని సాధించారు. ప్రభుత్వ వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ, దళిత గిరిజన, ఆదివాసీ, బగుడు బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ సామాజిక చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న ఆయన, చదువులోనూ తన సత్తాను నిరూపించారు.జాతీయ స్థాయి మెడికల్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో సర్వీస్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి, ఓపెన్ కేటగిరీలో ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన గాంధీ వైద్య కళాశాలలో (మాస్టర్ ఆఫ్ సర్జరీ విభాగంలో సీటు పొందడం విశేషం. చిన్న వయస్సులోనే సేవా భావం, క్రమశిక్షణ, పట్టుదలతో ఎదుగుతూ మహనీయులు సేవాలాల్ మహారాజ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా డా. రాజ్ కుమార్ జాదవ్ ని బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు , సామాజిక ఉద్యమ నాయకులు ఐనాల పరశు రాములు.సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రి లో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపి ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా. రాజ్ కుమార్ జాదవ్ సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, సేవా భావంతో పాటు కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని మరోసారి నిరూపించిందని తెలిపారు.

# కారుకొండ సడలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్తాడ్వాయి మండలం ఏప్రిల్ 8**
నుండి భూపతిపురంలో అన్నారం పట్టి గ్రామంలో ఎట్టి వారి ఆధ్వర్యం లో శ్రీ కారుకొండ సడలమ్మ జాతర నిర్వహణ చేయడం జరుగుతుంది 6వ గుట్టు వారు ఎట్టి, మైపతి కుడుముల, ధన్నూరి, కోడిపే, ఆత్రం మొదలగు ఇంటి పేర్ల వారు ఈ జాతర కార్యక్రమంలో హాజరవుతారు తెలంగాణ మహారాష్ట్ర చాటిస్గడ్ నుండి ఈస్థల పురాణం కిందకు వచ్చే ఇంటి పేర్ల వారు తమ మొక్కలు తీర్చుకుంటారు ఈజాతర పండుగ కార్యక్రమం భూపతిపురం లోని కుల పెద్దమనుషులు పేరంటాలు యూత్ మరియు పూజారులు కలసి జాతర నిర్వహణ చేయడం జరుగుతుంది జాతర సందర్భంగా కోరుకొండ సడలమ్మ జాతర కమిటీ అధ్యక్షులు ఎట్టి పాపారావు కార్యనిర్వహణ అధ్యక్షులు ఎట్టి నర్సయ్య ఎట్టి లక్ష్మయ్య, ఎట్టి శ్రీను నర్సింగరావు
కుడుముల బాబు కార్యదర్శి అన్నవరం హన్మంతరావు బడే రాంబాబు తల్లడి లక్ష్మయ్య ఎట్టి కృష్ణారావు భుజంగరావు మల్లయ్య కుడుముల సూరిబాబు మైపతి గోపాల్ శ్రీనివాస్ తదితరులు పూజారులు వడ్డీలు కట్టలేక వడేలు, డోలు వారు హాజరయ్యారు.

# దుర్గమ్మ దేవర లో పాల్గొన్న పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువనాయకుడు డైనమిక్ లీడర్ తుగ్గలి నవీన్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 8(నమస్తే భారత్):-** నియోజకవర్గంలో బి, అగ్రహారం గ్రామంలో పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి, దుర్గమ్మ దేవర దర్శన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని బి, అగ్రహారం గ్రామంలో ఆయన దుర్గామాత దేవిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.గ్రామస్తులు పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువ నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు విష్ణువర్ధన్ రెడ్డి అనిల్ రెడ్డి యశ్వంత్ రెడ్డి బెస్త సాలప్ప ఈడిగ కిష్టన్న గౌడ్ పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సన్ జిల్లా శిక్షణ శిబిరం దామరగిద్ద మండలం శిరిడి సాయిబాబా మందిరం నందు నిర్వహించడం జరిగింది

**నమస్తే భారత్,,,8=4=2026=నారాయణపేట జిల్లా**

అందులో భాగంగా భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు కావాలి వెంకటేష్ అధ్యక్షతన రాష్ట్ర సంఘటన మంత్రి రాజారెడ్డి గారు మరియు రాష్ట్ర కోశాధికారి మాణిక్ రెడ్డి గారు పాలమూరు ఇంచార్జ్ గజేందర్ గౌడ్ గారు రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ గారి సమక్షంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భారతీయ కిసాన్ సంగం శిక్షణ శిబిరం సందర్భంగా గ్రామ రైతాంగ సమస్యలు రైతాంగం ఎదుర్కొంటున్న విషయాలు సంఘటితంగా సంఘం కమిటీలుగా గ్రామ కమిటీలు గా ఏర్పడి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వ వారధిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యగా పరిష్కరించడానికి భాగస్వామిగా సంఘటితంగా ఉంటే ఏ సమస్య పరిష్కరించాలని పరిష్కార మార్గం ఏర్పడుతుందని వివిధ మార్గాల ద్వారా రైతాంగ సమస్యలు ఎన్నో ఎప్పటికీ ఎదుర్కొంటుంటే ఉంటుంటాము కావున ప్రతి గ్రామన్న రైతులు ఒక సంఘంగా ఏర్పడి అందరూ కలిసికట్టుగా సంఘటితంగా ఉంటే సమస్య పరిష్కారానికి మార్గం ఏర్పడుతుంది కాబట్టి ఇట్టి విషయాలు భారతీయ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ కమిటీలు ఏర్పడి మండల కమిటీలు ఏర్పడి జిల్లా కమిటీ ద్వారా సంఘటితంగా సంఘాలు వివిధ సమస్యలకు మార్గాలు పరిష్కారాలు కావడానికి అవకాశం చాలా ఉంది కాబట్టి ఈ యొక్క శిక్షణ శిబిరంలో చాలా విషయాలు రైతులు ఎదుర్కొనే సమస్యలకు వేదిక ఉంటుంది కాబట్టి భారతీయ దేశంలో అత్యధిక పెద్ద రైతు సంఘం భారతీయ కిసాన్ సాంగ్ ద్వారా సామాజిక సేవ ద్వారా మన సమస్యని మనమే పరిష్కరించుకొని దేశానికి సేవ చేసే భాగ్యం మనకు దొరుకుతుంది అందరికీ సేంద్రియ ఆహారం అందించి ఆరోగ్యం కాపాడుటలో మనము ప్రాధాన్యత నిచ్చి మన భూములను సారవంతం చేసుకుని అధిక దిబుడలను సాధించి ఆర్థికంగా నిలువుతొక్కునాలే సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి గ్రామాల ఆర్థిక అభివృద్ధిని రైతు కుటుంబాలు లాభసాటిగా ఉండాలి రాబోయే తరాలకు మార్గం చూపించాలి దేశభక్తిని పాటించాలి దేశానికి నిస్వార్థంగా ఆహారం అందించాలి అదే మన విధానం కావాలి సంఘటితంగా ఉండాలి సమస్యను పరిష్కరించాలి ఎన్నో మార్గాలు ఆవేశంతో కాకుండా ఆలోచన చేస్తే ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించి అధిక లాభాలను సాధించుకుందాం ఇందులో భాగంగా నోరు మంది రైతులు పాల్గొనడం వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు మండల అధ్యక్షులు జిల్లా కమిటీ పాల్గొ నారు

## మొక్కజొన్నకు మద్దతు ధర 2400 ఇవ్వాలి బోనస్ 330 రూపాయలు చెల్లించాలి ఎమ్మార్వో కి వినతి పత్రం




**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తహసిల్దారు ఎమ్మార్వో కి సిపిఐ(ఎం) ప్రతినిధి బృందం, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ వివరించారు, అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం మండలానికి ఒక్క(1) మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మాత్రమే పెట్టాలనా ఆలోచనలో ఉన్నది, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని, కనీసం రెండు గ్రామాలకి ఒక్క కొనుగోలు కేంద్రాన్ని అయినా ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు ఈ మొక్కజొన్నలు ప్రతి గింజ కూడా కొనాలని, ప్రభుత్వ సంస్థ అయిన మార్క్ ఫెడ్,హాఖ ,వంటి సంస్థలతో ద్వారానే కొనాలని, ప్రభుత్వం ఎకరాకి 24 క్వింటాల్ మాత్రమే కొంటామని చెబుతుంది, అలా కాకుండా కనీసం ఎకరాకి 40 క్వింటాలు కొనాలని డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా, అధికార యంత్రాంగం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని వచ్చిన రైతులకు, వాటర్,టెంట్, తార్ పాలు పట్టాలు) ఏర్పాటు చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, రైతు సంఘం మండల నాయకులు నల్లబోలు లక్ష్మారెడ్డి, సీఐటీయూ నాయకులు తాటికొండ అనంత చారి తదితరులు పాల్గొన్నారు.

## యస్జీటి ఉపాధ్యాయుల మండల ఫోరం ఎన్నిక



**నమస్తే భారత్ :-మరిపెడ** యస్జీటి ఉపాధ్యాయుల మరిపెడ మండల ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు.యస్జీటి ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ భరత్, కోశాధికారిగా తల్లాడ శ్యామ్,గౌరవ అధ్యక్షులు గా జి.వెంకన్న,జి.మంగిలాల్ ఉపాధ్యక్షులుగా.యం.లింగయ్య,యం.చంద్రశేఖర్,కె.యాకయ్య,మహిళా.కార్యదర్శులుగా.యస్,రజిత,జి.శోభారాణి,సంయుక్త కార్యదర్శులుగా బి.విజయ్ కిరణ్,జె.వినోద్ కుమార్,జిల్లా కౌన్సిలర్.లుగా.పి.యాదగిరి,డి.లింగయ్య,వి.సాంబశివరావు,పి.వీరన్న,సోషల్ మీడియా కన్వీనర్ గా వి.రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యస్జీటి ఉపాధ్యాయుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేయాలని అన్నారు.యస్జీటి లో పై వివక్ష రూపు మాపే వరకు కలిసికట్టుగా పనిచేయాలని.అన్నారు.రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో యస్జీటి లకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు.

## మోర సైదయ్య దశ దిన కర్మకు హాజరైనా

**- మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఉల్లేపల్లి గ్రామానికి చెందిన.. మోర సైదయ్య , దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను.పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు రామడుగు అచ్యుత్ రావు వారి వెంట.గ్రామ సర్పంచ్ నవ్విల్ల కలమ్మ బివెంకన్న, ఉపసర్పంచ్ ఎంకన్న, మాజీ సర్పంచ్ ప్రభాకర్, గొల్ల శీను, ఉప్పలయ్య, పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు

**సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మేడారం గ్రామ సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న**







**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**

తాడ్వాయి మండలం మేడారం గ్రామ పంచాయతిలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన మేడారం గ్రామ సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న ఈ కార్యక్రమంలో వే ం డా ర ం గ్రామ ఉప సర్పంచ్ ఆలకుంట వనిత కృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనిల్,సీనియర్ నాయకులు బాబురెడ్డి, అట్టం సమ్మయ్య,గండికోట నారాయణ నాయకులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి -- ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్






**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థ వంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరావు, దేవస్థానం డి ఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం--భద్రాద్రి కొత్తగూడెం గ్యాస్ పైపులైన్ పనులు వేగవంతం చేయాలి -- కలెక్టర్ అంకిత్






**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

ఖమ్మం నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ మేరకు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థ క్వాలిటీ ఇంచార్జ్ రామకృష్ణతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పైపులైన్ రూట్ మ్యాప్, ప్రస్తుత పనుల పురోగతి, ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అమలులో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ, అనుమతుల మంజూరు, రోడ్ల తవ్వకాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన సింగిల్ విండో విధానం ద్వారా 24 గంటల్లో అనుమతులు పొందే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, డిగ్ అండ్ రీస్టోర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరతను నివారించడానికి పీఎన్జీ సరఫరాను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంటూ, మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం పరిశ్రమల శాఖను బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పీఎన్జీ సరఫరా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై 30 మంది గ్యాంగ్ రాళ్ల దాడి.. సినీఫక్కీలో పోలీసుల చేజింగ్

హైదరాబాద్ :ఒడిశా, బిహార్ రాష్ట్రాల్లో తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్య ంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు.
వివరాల్లోకి వెళితే..సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిన్న రాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు.పోలీసులపైనే ఎదురుదాడి..గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరాం య్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా




పోలీసులు అనుమానిస్తున్నారు.
విచారణలో పొంతన లేని సమాధానాలు అరెస్ట యిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

## ఏసీబీ వలలో మరో ఇద్దరు పోలీసు అధికారులు.. లంచం తీసుకుంటూ పట్టివేత



.శంషాబాద్ పరిధిలోని రాజీవ్‌గాంధీ ఇంట ర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో అరెస్టు చేయకుండా కేసు నుంచి తప్పించడానికి లంచం తీసు కున్న ఇద్దరు పోలీసు అధికారులను ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు.ఖరాజీవ్ గాంధీ విమాన శ్రయం పోలీసు అవుట్ పోస్టులో సీఐగా పనిచే స్తున్న యూ.కె సిద్దేశ్వర్, ఎస్సై సంపతి కనకయ్య రూ. 2 లక్షలు తీసు కుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఓ

హైదరాబాద్ : అవినీతి నిరోధక శాఖ అధికారులు మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు చిక్కారు. ఉదయం మహబూబాబాద్ మండలం గూడురు గ్రామంలో ఎంఈవో, స్కూల్ అం స్టెంట్ లంచం తీసుకుంటూ పట్టుబడగా తాగా శంషాబాద్ పరిధిరో సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఏసీబీ వలకు చిక్కారు కేసులో చార్జిషీట్, అరెస్టు చేయ ుకుండా చూడాలని బాధితుడు కోరగా వారు రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇందులో మొదటి విడతగా రూ.2 లక్షలు ఒప్పందం జరిగి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# తెలంగాణా వైద్య, ఆరోగ్య రంగంలో భారీ నియామకాలు

హైదరాబాద్ :ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ఆవిష్కరించారు వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు తెలంగాణా వైద్య ఆరోగ్య రంగంలో నియామకాలను చేపట్ట టం చాలా సంతోషం అని ఆయన పేర్కొ న్నారు.. ఇది మనం వైద్య ఆరోగ్య రంగానికి ఇచ్చే ప్రాధాన్యతకు తార్కాణం అన్నారు.నియామకాల ప్రక్రియపై మంత్రి దామోదర రాజనర్సింహడైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (టీవీవీపీ) పరిధిలో 692 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టులు భర్తీ చెయ్యటం ఒక గొప్ప ముందడుగుగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వైద్య సేవల విషయంలో వెనక్కు తగ్గటం లేదని ఆయన చెప్పారు. నేటి నియామకాల ప్రక్రియ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వేసిన ముందడుగుగా ఆయన అభివర్ణించారు.692 పోస్టులు భర్తీపై మంత్రి దామోదర రాజనర్సి ంహఅనస్తేషియా విభాగంలో – 226, గైనకాలజీ – 247, పీడియాట్రిక్స్ – 219, మె ుత్తం – 692 పోస్టులు భర్తీ చేయటం, వీరికి నియామక పత్రాలను అందించటం నిజంగా గర్వించాల్సిన



సందర్భం అన్నారు.ఎంపికైన డాక్టర్లకు నియామక పత్రాలు అందించారు.ఇది యువ వైద్యుల బాధ్యతాయుతమైన సేవా మార్గా నికి ఆరంభం అని ఆయన పేర్కొన్నారు.1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు నోటిఫి కషన్‌తెలంగాణా రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, నియామకాల ప్రక్రియ యజ్ఞంలో వైద్య ఆరోగ్య శాఖ నుండి మొత్తం 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తే అందులో 692 పోస్టుల భర్తీ పూర్తయి ందన్నారు. మిగిలిన 924 పోస్టులు త్వరలోనే మే నెలలో భర్తీ చెయ్యనున్నాం అని శుభవార్త చెప్పారు. వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి 607 పోస్టులకు నోటిఫి కేషన్ ఇచ్చాం అన్నారు.మెడికల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం అన్నారు.

## చేనేత రంగంలో టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ రమణ లేఖ

హైదరాబాద్ : చేనేత రంగంలో ఏకీకృత టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ లేఖ రాశారు. పాత విధానంలోనే టీఎస్‌సీవో ద్వారా దుస్తులు కొనుగోలు చేయాలని కోరా రు. మార్చి 11 న ఇచ్చిన జీవోను యథాతథంగా అమలు చేయాలని , విద్యార్థుల యూనిఫామ్ త యారీ కి సంబంధించిన 105 కోట్ల రూపాయల ఆర్డర్‌ను టీఎస్‌సీవోకు ఇవ్వాలన్నారు.వివిధ సంక్షేమ శాఖలకు అవసరమయ్యే దుస్తులను టీఎస్‌సీవో ద్వారానే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాకుండా,



వేలాది కుటుంబాల జీవనాధారమని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని వెల్ల డించారు. ఈ రంగాన్ని కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేనేత కళాకారులకు, కార్మికులకు ఎంతో మేలు చేశారు.

## కారం పొడి కొనేలోపు రూ.2 లక్షలు మాయం



కామారెడ్డి జిల్లా, ఏప్రిల్ 8: ఎల్లారెడ్డిలో సినీ ఫక్కీలో చోరీ ఘటన కలకలం రేపుతోంది. రషీద్ పటేల్ అనే వ్యక్తి బ్యాంక్ నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకుని బైక్ కవర్‌లో పెట్టుకోగా.. ఎంతో చాకచక్యంగా డబ్బును కొట్టేశాడు దొంగ. ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన రషీద్ పటేల్ తన అవసరాల కోసం యూనియన్ బ్యాంక్‌లో రెండు లక్షల రూపాయలు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ మొత్తాన్ని బైక్ సీటు కవర్ లోపల పెట్టుకుని అక్కడి నుంచి బయలుదేరారు.
కారం పొడి కొనేందుకు ఒక చిన్న షాపు వద్ద బైక్ ఆపారు రషీద్. బైక్‌ను లాక్ చేయకుండానే షాపులోకి వెళ్లగా.. అదే అదునుగా భావించిన దొంగ బైక్ కవర్ తెరిచి డబ్బు ప్యాకెట్‌ను కొట్టేశాడు. ఈ ఘటనపై పోలీసులను ఆశ్రయించాడు రషీద్. బ్యాంక్ నుంచే దొంగ తనను వెంబడించినట్లు బాధితుడు రషీద్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగిన ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. వీలైనంత త్వరగా దొంగను పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# హైదరాబాద్ ప్రయాణీకులకు బిగ్ అప్డేట్, బస్టాపుల్లో కీలక మార్పులు

హైదరాబాద్ : కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ఉన్న బస్టాపు లను మార్పు చేయాలని డిసైడ్ అయింది. అందులో భాగంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో జిల్లాల బస్సులు ఇక ఆగవు. త్వరలో ఇక్కడి నుంచి బస్టాప్ మారనుంది. ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ రామంతాపూర్ వైపు పొడిగింపు పనులు జరుగనున్న నేపథ్యంలో.. ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఉప్పల్ నల్ల చెరువు వద్దకు తాత్కాలికంగా జిల్లాల స్టాప్ మార్చి.. ప్రస్తుతం సిటీ బస్సులు ఆగుతున్న బస్టాండ్‌ను పూర్తిగా ఆధునీక రించాలని నిర్ణయిం చారు. హైదరాబాద్ లో బస్టాపుల్లో మార్పులు జరగనున్నాయి. మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎ ంఎంసీ), ఆర్టీసీ అధికారులు సమా వేశమయ్యారు. రూ.3.20 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదన లకు స్టాండింగ్ కమిటీ సాధారణ సమావేశం ఆమోదం తెలిపింది. త్వరలో టెండర్ నోటిఫికేషన్ ప్రకటిం చను న్నట్టు సమాచారం. ప్రస్తుతం ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న బస్టాపును తాత్కాలికంగా ఉప్పల్ నల్లచెరువు వద్దకు మార్చాలని భావి స్తున్నారు. ఇప్పటికే చెరువు వద్ద విస్తరణ పనులు చేపట్టారు. లోకల్ బస్సులు నిలు పుతున్న బస్టాండ్‌ను పూర్తిగా ఆధు నీకీకరించనున్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న భవనం, బస్ షెల్టర్లు, డ్రైవ్ వేలు తొలగించి.. కొత్తగా నిర్మించేందుకు ప్రణాళికలు రూపొ ందించారు.అధికారుల చర్చలు... కార్యాచరణ అమలుఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు



ఎనిమిదేళ్లుగా సాగుతున్నాయి. ఉప్పల్ రింగ్ రోడ్ ఆవలి వరకు జాతీయ రహదారుల సంస్థలోని ఆర్ అండ్ బీ అధికారులు నిర్మిస్తుండగా.. ఇక్కడి నుంచి రామంతాపూర్ వైపు పొడిగింపు పనులు జీహెచ్ఎంసీ చేపడుతోంది. గతంలోనే కాంట్రాక్టు సంస్థను ఎంపిక చేయగా పలు కారణాలతో అర్ధంతరంగా పనులు నిలిచిపోయాయి. తాజాగా తిరిగి పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. దీంతో.. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద వాహనాల రాకపోకల మళ్లింపు/పరిమిత లేన్లలో అనుమతించే అవకాశముంది. ఈ క్రమంలోనే బస్టాప్ మార్పునకు నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉంటే.. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సొంతూర్లు, ఇతరత్రా పనుల కోసం వెళ్లే వారికి ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద బస్టాప్ ఉండడం అనువుగా ఉంటుంది. మెట్రోలో వెళ్లి బస్సులు ఎక్కే అవకాశముంది. దీని పైన ప్రయాణీకుల సమస్యలను సైతం పరిగణలోకి తీసుకొని.. అధికారికంగా మార్పుల పై నిర్ణయం ప్రకటించనున్నారు.

## చోరీకి గురైన ద్విచక్రవాహనం.. మూడు నెలల తర్వాత ఈ-చలాన్..

హైదరాబాద్: భాగ్యనగరంలో మూడు నెలల కిందట ఫైసల్ రెహ్మాన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం దొంగతనానికి గురైంది. చోరీపై అతను హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ద్విచక్రవాహనం ఎలాగైనా పట్టుకుని అప్పగిస్తామని హామీ ఇచ్చారు. మూడు నెలలు గడిచినా వాహనం ఆచూకీ మాత్రం లభించలేదు. తాజాగా తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్ చూసి షాకయ్యాడు రెహ్మాన్.
రెహ్మాన్ ద్విచక్రవాహనానికి ఈ–చలాన్ విధిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మెసేజ్ పంపారు. దీంతో షాక్‌కు గురైన అతను వెంటనే అప్రమత్తమయ్యాడు. తన వద్ద స్కూటీ లేదు కదా.. చలానా ఏంటని మెసేజ్ ఓపెన్



చేశాడు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ వెబ్ సైట్‌కి వెళ్లి చూశాడు. ఆ సైట్‌లో తన ద్విచక్ర వాహనంపై దొంగ కూర్చుని ఉన్న స్పష్టమైన ఫొటోను చూశాడు. ఆ ఫొటో ద్వారా నిందితుడిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టాడు.

# తెలంగాణలోనూ వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వం కీలక నిర్ణయం


హైదరాబాద్ :తెలంగాణలోనూ వాలంటీర్ల వ్యవస్థ రాబోతోంది. ఏపీలో 2019 లో జగన్ సీఎం అయిన తరువాత వాలంటీర్ల వ్యవస్థను అందు బాటులోకి తీసుకొచ్చారు. కరోనా సమయంలో వాలంటీర్లు చేసిన సేవ లకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రభుత్వ నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో అమలు చేయటంలో వారే కీలక భూమిక పోషించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల వ్యవస్థను తొలిగించారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థ ను కొన్ని ప్రత్యేక రంగా ల్లో వినియోగి ంచుకోవాలని భావిస్తోంది.ఏపీలో అమలైన వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పక్కన పెట్టింది. రాజకీయంగా వాలంటీర్ల వ్యవస్థ తో నష్టం జరుగుతుందనే అభిప్రాయం ఉంది.



2024 లో వైసీపీ ఓటమి తరువాత ఆ పార్టీ నేతలే తమ ఓటమికి వాలంటీర్ల వ్యవస్థే కారణమని ఓపెన్ గా విమర్శలు చేసారు. 2023 లో తెలంగాణలో అధికారంలోకి వచ్చిని సవ ుయంలో కాంగ్రెస్ నేతలు సైతం వాలంటీర్ల వ్యవస్థ పైన ఆలోచన చేసారు. ఏపీ ఫలితాలు చూసిన తరువాత ఆ ప్రతిపాదన ను పక్కన పెట్టారు. కాగా, ఇప్పుడు రైతులకు ఉపయో గపడేలా సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమించనున్నట్లు తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ముగ్గురు వాలంటీర్లను నియమిస్తారు. ఇలా రాష్ట్రంలో మొత్తం 30 వేల మంది వాలంటీర్లను ప్రభుత్వం నియమించనుంది. ఏపీలో అమలు చేసిన విధానంలో కాకుండా ప్రస్తుతానికి సాయిల్ హెల్త్ వాలంటీర్లుగా నియమించుకోవాలని నిర్ణయిం చారు .ప్రస్తుతానికి వ్యసాయ రంగానికి పరిమితంఇక, ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు తమకు కేటాయించిన పరిధిలో ఉన్న రైతులకు సహకారం అందించనున్నారు. భూసారం కాపాడుకోవటం.. పంటకు అనుకూలంగా భూమిని ఎలా మార్చుకో వాలి లాంటి సలహాలు, సూచనలు చేస్తారు. రైతులకు భూసారంపై అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి ఎలా రాబట్టాలనే దానిపై రైతులకు సూచనలు చేస్తారు. ముందుగా ఈ వాలంటీర్లకు వాటిపై ట్రైనింగ్ కల్పిస్తారు. ఇక్రిశాట్‌లో తాజాగా తొలి విడతగా వాలంటీర్లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని తుమ్మల ప్రారంభించారు. ఇక్రిశాట్, తెలంగాణ వ్యవసాయ శాఖ ఈ వాలంటీర్లను నియమించనుంది. తొలుత సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు శిక్షణ అందిస్తున్నారు. వీరికి భూసారం, పంటల సాగు లాంటి అన్ని విషయాలపై ట్రైనింగ్ ఇస్తారు.
శిక్షణ పూర్తయిన తరువాత వీరు విధుల్లోకి రానున్నారు.

# హాట్ సమ్మర్ లో ఈ కూల్ ప్రదేశాలను చుట్టేయండి.. హైదరాబాద్ కు దగ్గరలోనే..


హైదరాబాద్ :ఏప్రిల్, మే నెలలో ఎండలు మండి పోతు న్నాయి. సమ్మర్ నుంచి తప్పించుకునేందుకు నగర వాసులు విమాన టికెట్లు బుక్ చేసుకుని హిల్ స్టేషన్స్ కు బయల్దేరుతున్నారు. అయితే హైదరాబాద్ కు దగ్గరలోనే అవుటర్ రింగ్ రోడ్డు దాటిన తర్వాత కొన్ని పర్యటక ప్రాంతాలు దాగి ఉన్నాయి. హిడెన్ జెమ్స్ గా వీటిని పిలుస్తున్నారు. వాటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. హైదరాబాద్ నుంచి కేవలం 200 కిలోమీటర్ల లోపు ఈ ప్రాంతాలు ఉన్నాయి.భారత్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వం. మనదేశం ఎన్నో చారిత్రక కట్టడాలు, ప్రకృతి రమణీయమైన ప్రదేశాలకు నెలవుగా ఉంది. అటు హిమాలయ పర్వతాల నుంచి కన్యా కుమారి వరకు అలాగే జైసల్మేర్



ఎడారులు, ఇసుక దిబ్బల నుంచి కేరళలోని బ్యాక్ వాటర్ అందాల వరకు దేశంలోని ప్రతి రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు టూరిస్టులను ఆహ్వాని స్తు న్నాయి. అయితే హైదరాబాద్ కు దగ్గరలో ఉన్న టూరిస్టు ప్రాంతాల గురించి తెలుసా..గొట్టం గుట్ట ప్రాంతం.. దీన్ని మిని కాన్యాన్ గా పిలుస్తుంటారు. ఈ ప్రాంతం హైదరాబాద్ నుంచి కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చంద్రంపల్లి డ్యామ్ బ్యాక్ వాటర్ జలాలు ఇక్కడి ప్రధాన ఆకర్షణగా నిలుస్తు ంటా యి. ఇక్కడి చల్లని గాలులు పర్యటకులను మైమరిపింపజేస్తుంటాయి. ఇక సాయంత్రం సూర్యాస్తమయం వేళల్లో ఇక్కడి దృశ్యాలు ఫొటో గ్రఫీకి అనుకూలంగా ఉంటాయి.ఇక పోచారం వన్యమృగ సంరక్షణ ప్రాంతం హైదరాబాద్ నుంచి దాదాపు 115 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవలికాలంలో నగర వాసులకు ఇదో మంచి పిక్నిక్ స్పాట్ గా మారింది. ఇక్కడి దట్టమైన చెట్లు ఫ్యామిలీతో పిక్నిక్ కు వెళ్లడానికి అనువైనదిగా ఉంటుంది. ఇక ఈ వన్యమృగ సంరక్షణ కేంద్రం నుంచి జింకలు, ఇతర జంతువులు, పక్షులు సరస్సు వద్దకు వస్తుంటాయి. పర్యటకులు ఎంచక్కా వాటిని వీక్షించవచ్చు.హైదరాబాద్ కు 90 కిలో మీటర్ల దూరంలో రాచకొండ కోట ఉంది. ఈ కోటను 14వ శతాబ్దంలో నిర్మించారు. ఇక్కడి ఎత్తయిన రాతి కట్టడాలు ట్రెక్కింగ్ చేసే వారికి, పర్యటకులు చల్లగా సేద తీరేందుకు హాయిగా ఉంటుంది. అలాగే సింగూర్ డ్యామ్ అందాలు చూడాలంటే హైదరాబాద్ నుంచి సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. మంజీరా నదిపై ఉన్న ఈ భారీ రిజర్వాయర్ వేసవిలో పర్యటకులు బోట్ షికారు చేసేందుకు అనువైన ప్రాంతంగా ఉంటుంది. ఇక్కడికి సమీపంలోని లోటస్ మారుపేరుగా చెబుతారు.

## తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు గుడ్ న్యూస్.. భారీగా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ :విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయి. వారికి వేసవి సెలవులు ప్రకటించేశారు. దీంతో తల్లిదండ్రులతో కలిసి వారంతా ఊర్లకు ప్రయా ణం అవుతున్నారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో రవాణా వాహనాలు ప్రయా ణికులతో కిక్కిరిసిపోత ున్నాయి. రైళ్లలో సైతం రెండు నెలల క్రితమే బర్తలన్ని నిండిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాలు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదగా పలు ప్రత్యేక రైల్వే సర్వీ సులను నడుపుతున్నట్లు ప్రకటించింది. అలాగే కొన్ని రైల్వే సర్వీసులను పొడిగించినట్లు వివరి ంచింది. ఈ ప్రత్యేక రైళ్లతోపాటు పొడిగించిన రైల్వే సర్వీస్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఏ ఏ మార్గాల్లో ఈ రైళ్లు నడుస్తాయంటే..?చర్లపల్లి–



తిరుచానూరు, తిరుపతి–అకోలా, కాచిగూడ–తిరుచానూరు, తిరుపతి– చర్లపల్లి, నాందేడ్–తిరుచానూరు, చర్లపల్లి–తిరుచానూరు, సికింద్రాబాద్–అనకాపల్లి, తిరుపతి–నరసాపూర్, నాందేడ్–ధర్మవరం, చర్లపల్లి–నరసాపూర్, కాకినాడ టౌన్– లింగంపల్లి, లింగంపల్లి–కాకినాడ టౌన్, చర్లపల్లి–కాకినాడ టౌన్, జల్నా–తిరుచానూర్, చర్లపల్లి–అనకాపల్లి, సికింద్రాబాద్–అనకాపల్లి, కాకినాడ టౌన్– మైసూర్, చర్లపల్లి– భువనేశ్వర్ న్యూ, తిరుపతి–పందార్‌పూర్, నడుపుతుంది.

# 87వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్..



**గుంటూరు:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించారు. సాధారణ ప్రజలే కాకుండా టీడీపీ కార్యకర్తలు, నేతలు సైతం తమ సమస్యలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంతో ఓపికగా వారి సమస్యలు విని వినతులు స్వీకరించారు మంత్రి లోకేశ్.ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటుపైనా మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు అందింది. సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు సందర్భంగా విజయవాడలోని లోకో పైలట్ల గాలా డిపోను తరలించకుండా చూడాలని మంత్రికి సిబ్బంది విజ్ఞప్తి చేశారు. కోవిడ్ వల్ల నష్టపోయిన హైర్ బస్ యజమానుల బస్సులకు రీప్లేస్మెంట్ కల్పించి ఆదుకోవాలని యజమానులు కోరారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.63 ఎకరాల భూమిని చేశారు.

# వారి ఉనికిని కాపాడుకోడానికే దాడులు.. వైసీపీపై ఎంపీ అప్పలనాయుడు విమర్శలు

**అమరావతి, ఏప్రిల్ 8:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు చేస్తున్న దాడులను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఖండించారు. ఇది ఒక కార్యాలయంపై దాడి కాదని.. ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అయిన పత్రికా వ్యవస్థపై దాడిగా భావించాలన్నారు. 'రాజధానిగా అమరావతి చట్టబద్ధత అవుతున్న సమయంలో మీ సొంత ఎజెండాతో ప్రకటించిన విషయాలపై నవ్వులపాలయ్యారు.. దాన్ని డైవర్ట్ చేయడానికే ఈ దాడులు చేస్తున్నారు. మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందు మీ ఇంటి నుంచి మొదలుపెట్టండి. మీ తల్లి,



చెల్లెలికి న్యాయం చేయండి. మీ ఇంటి నుంచే మహిళలను కించపరిచే విధానానికి శ్రీకారం చుట్టారు. మహిళలను అన్ని విధాలా కించపరచడానికి నాంది పలికింది వైసీపీ నాయకులు' అంటూ విమర్శించారు.అందరూ ఖండించాలి...గత ప్రభుత్వంలో అమరావతి రైతులను పోలీసు యంత్రాంగంతో అణచివేసి అవమానించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు. సాక్షాత్తు అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి భార్య, తల్లిని అవమానపరచారని మండిపడ్డారు. దానిపై ఇంతవరకు క్షమాపణ చెప్పకుండా ఇప్పుడు మహిళల గురించి మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై కొంతమంది రౌడీలతో రౌడీయిజం చేసి అందరినీ భయభ్రాంతులకు గురి చేసిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలు కూడా ఆలోచిస్తున్నారని, ప్రజాస్వామ్యవాదులు కూడా ఈ చర్యలను ఖండించే పరిస్థితికి వచ్చిందన్నారు. వైసీపీ తన ఉనికిని కాపాడుకోవడానికి పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా చేస్తున్న దాడులను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని ఎంపీ అప్పలనాయుడు పేర్కొన్నారు పత్రికా స్వేచ్ఛను కాలరాసు_న్నారు.. .జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా సూచించారు.

# అత్యధిక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించడమే లక్ష్యం: పట్టాభిరాం

**అమరావతి, ఏప్రిల్ 8:** మాజీ సీఎం జగన్, వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రాంతీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చెత్తపైనా పన్ను వేసిన గత వైసీపీ ప్రభుత్వం చెత్తను తొలగించకుండా భారీగా నిల్వలు పెట్టి వెళ్లిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 100 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని... ఇంకా 50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాల్సి ఉందని వివరించారు. ఇకపై ఏ రోజు చెత్తను ఆ రోజు ప్రాసెసింగ్ చేసేలా సరికొత్తగా ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పట్టాభి తెలిపారు.చెత్త నుంచి ఆదాయం.. .రాష్ట్ర వ్యాప్తంగా 107 మున్సిపాలిటీల్లో రూ.528.65 కోట్ల వ్యయంతో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పట్టాభి రాం వెల్లడించారు. 5300 టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసేలా ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కేంద్రం రూ.213 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.141 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. జూన్ నుంచి ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించేలా ఒప్పందం చేసుకున్నామన్నారు. చెత్త నుంచి ఆదాయాన్ని కూడా సమకూర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు.. .కెమికల్ ఫర్టిలైజర్‌ను తగ్గించి బయో ఫర్టిలైజర్ వాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పట్టాభి అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి అతి తక్కువ ధరకే బయో ఫర్టిలైజర్లను రైతులకు అందిస్తామని తెలిపారు.



బయో ఫర్టిలైజర్ అమ్మకాలలో 10 శాతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుందన్నారు. చెత్త నుంచి రీ సైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెత్త రీ సైక్లింగ్ ద్వారా మున్సిపాలిటీలకు 10 శాతం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు 10 శాతం చొప్పున ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 చోట్ల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలంతా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. పారిశుద్ధ్యంపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు 5 వేల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామ న్నారు. దేశంలో అత్యధిక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెత్త సేకరణను నిరంతర పర్యవేక్షణకు రియల్ టైం డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయబోతున్నామని కొమ్మారెడ్డి పట్టాభిరాం పేర్కొన్నారు.

# కష్టపడిన వారిని గుర్తించడమే టీడీపీ సిద్ధాంతం: మంత్రి లోకేశ్..



**అమరావతి:** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు.

# కృష్ణపట్నం పోర్టులోకి తమిళనాడు బోటు అక్రమ చొరబాటు.. పట్టుకున్న టాస్క్‌ఫోర్స్



**నెల్లూరు, ఏప్రిల్ 8:** నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు సముద్ర తీరంలోకి అక్రమంగా చొరబడిన తమిళనాడుకు చెందిన ఒక బోటును టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు తీర ప్రాంతంలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. నిరంతర నిఘా కొనసాగుతున్న వేళ, ఈ చొరబాటు కలకలం రేపింది.గత కొద్ది రోజులుగా కృష్ణపట్నం తీరంలో అక్రమ రాకపోకలు పెరగడంతో టాస్క్‌ఫోర్స్ బృందాలు గస్తీని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా పట్టుబడిన బోటుతో కలిపి ఇప్పటి వరకు మొత్తం నాలుగు బోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల వరుసగా మూడు బోట్లను పట్టుకోగా, తాజాగా నాలుగో బోటు చిక్కింది. పట్టుబడిన ఈ బోట్లన్నింటినీ భద్రతా కారణాల దృష్ట్యా జువ్వలదిన్నె హార్బర్‌కు తరలించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు 24 గంటల పాటు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు. ఆధునిక పరికరాలు, నిఘా నేత్రాల సహాయంతో అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చొరబాటుదారుల ఆటకట్టిస్తున్నారు.

# వివాదాల 'శాంతి'కి జైలు శిక్ష.. అవినీతి సామ్రాజ్యంపై ఏసీబీ పంజా

**విశాఖపట్నం:** దేవాదాయ శాఖలో అత్యంత వివాదాస్పద అధికారిణిగా పేరుపొందిన అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) కె.శాంతి అవినీతి సామ్రాజ్యం కుప్పకూలింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులకు చిక్కిన ఆమెకు, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో విజయవాడ సబ్ జైలుకు తరలించారు. నాలుగేళ్ల స్వల్ప సర్వీసులోనే రాజకీయ అండదండలతో ఆమె సాగించిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.



దేవాదాయ శాఖలో నిబంధనల ఉల్లంఘనకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతి ఎట్టకేలకు కటకటాల పాలయ్యారు. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న అభియోగాలపై ఏసీబీ సోదాలు నిర్వహించి, ఆమెను అరెస్ట్ చేసింది. అనంతరం జడ్జి ముందు హాజరుపరచగా, ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పోలీసులు ఆమెను విజయవాడ సబ్ జైలుకు తరలించారు. రాజకీయ అండతో అక్రమాల పర్వం..2020లో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే శాంతిపై లెక్కలేనన్ని ఆరోపణలు ఉన్నాయి. అప్పటి అధికార వైసీపీకు చెందిన ఒక కీలక ఎంపీ అండతో ఆమె నిబంధనలను తుంగలో తొక్కినట్లు తెలుస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని విలువైన ఆలయ భూములను వేలం లేకుండానే తమ అనుయాయులకు 11 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చి ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం చేకూర్చారు. ముఖ్యంగా అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలోని పరదేశమ్మ ఆలయ భూములను ఒక ఐస్‌క్రీం యూనిట్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. అధికారులపైనే దాడులు.. విలాసవంతమైన జీవితం..శాంతి ప్రవర్తన పరిమితం కాలేదు.

# పెళ్లైన 11 నెలలకే ఘోరం: బావను బలి తీసుకున్న బామ్మర్ది.. కారణం తెలిసి షాక్

**సత్యసాయి జిల్లా:** చెల్లెలి సంతోషం కోసం ఏదైనా చేసే అన్నలు ఎంతో మంది ఉంటారు. కానీ ఆమె బాధను భరించలేక తన పసుపు కుంకాలను దూరం చేశాడు ఓ అన్న. అలాంటి హృదయ విదారక ఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. చెల్లెలిని వేధిస్తున్నాడనే కోపంతో, సొంత బావనే హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.అసలేం జరిగిందంటే. .లేపాక్షి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రాజు చెల్లెలు మేఘనకు సుమారు ఏడాది క్రితం బెంగళూరు శివారులోని ఎలహంక ప్రాంతానికి చెందిన వినయ్ కుమార్‌తో వివాహం జరిగింది. వినయ్ తన అన్నతో కలిసి చిన్న ప్రైవేట్ సంస్థను నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. మేఘన కూడా అదే సంస్థలో పనిచేస్తూ, మొదట్లో దాంపత్య జీవితం సవ్యంగా సాగింది. కానీ కొద్ది కాలానికే వారి మధ్య విభేదాలు తలెత్తాయి.వినయ్ కుమార్ తన భార్యపై అనుమానం పెంచుకుని, తరచూ ఆమెను వేధించడం ప్రారంభించాడు. చిన్న విషయాలకే గొడవలు పెట్టడం, ఆమె ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తం చేయడం, ఇంకా ఆమె అన్న రాజుకు ఫోన్ చేసి అవమానించడం రోజువారీగా మారింది. ఈ పరిణామాలు రాజులో తీవ్ర ఆగ్రహాన్ని రేపాయి. చెల్లెలి బాధను తట్టుకోలేక, చివరకు ప్రతీకారం తీర్చుకోవాలనే ఆలోచనకు



దిగాడు.అదే ఆవేశంలో రాజు పక్కా ప్రణాళిక రూపొందించి, వినయ్‌ను స్వగ్రామానికి పిలిపించాడు. గ్రామ సమీపంలోని వద్దకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేశాడు. అనంతరం ఎవరికి తెలియకుండా మృతదేహాన్ని, అతని బైక్‌తో పాటు కాలువలో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే కొద్ది రోజుల తర్వాత కాలువలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని విచారణ ప్రారంభించారు.కాగా ఇదే సమయంలో వినయ్ కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో, కాలువలో లభించిన మృతదేహం వినయ్‌దేనని నిర్ధారించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు కాల్ డేటాను పరిశీలించగా, చివరిసారిగా రాజే వినయ్‌ను సంప్రదించినట్లు బయటపడింది. దీంతో రాజును అదుపులోకి తీసుకుని విచారించగా, తన ఒప్పుకున్నాడు.

# ఏపీలో స్లీపర్ బస్సుల రద్దు సర్కార్ సంకేతాలు..



**అమరావతి:** ఏపీలో ఈ మధ్య వరుసగా ప్రైవేటు బస్సు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో చాలా వరకూ స్లీపర్ బస్సులే ఉంటున్నాయి. రోడ్లపై జరిగే ప్రమాదాలతో పాటు బస్సుల్లో ఉన్న ఫిట్ నెస్, ఇతర సమస్యలే ఇందుకు కారణమవుతున్నాయి. ఇలా ప్రమాదాలు జరిగినప్పుడు అందులో ప్రయాణిస్తున్న జనం బయటపడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. దీంతో స్లీపర్ బస్సుల నిషేధం దిశగా ఏపీ సర్కార్ అడుగులు వేయబోతోంది.రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న స్లీపర్ బస్సుల ప్రమాదాల నేపథ్యంలో భవిష్యత్తులో వీటిని రద్దు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు, ఈ మేరకు కేంద్రాన్ని సంప్రదించినట్లు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. అలాగే బస్సుల వేగాన్ని నియంత్రించేందుకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం బస్సు ప్రయాణించే దూరం ఆధారంగా గమ్యానికి చేరే సమయాన్ని కూడా నిర్ణయించి, అంతకంటే తక్కువ సమయంలో చేరితే సిటీలోకి అనుమతించబోమని ఆయన తెలిపారు.అలాగే 300 కిలోమీటర్లు, అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండేలా చూస్తామని, వీరిలో ఒకరు రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు వీలుగా బస్సులో ఓ సీటు కూడా కేటాయించేలా ప్రైవేటు ఆపరేటర్లను ఆదేశించారు. దీంతో పాటు జాతీయ రహదారులపై బస్సుల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ గన్ ల ఏర్పాటు కోసం రూ.40 కోట్లు కేటాయించారు. అలాగే బస్సుల్లో రెండు కెమెరాలు ఏర్పాటు చేసి డ్రైవర్ చూడాలని నిర్ణయించారు.

# అధికారులు వల్లే మా కార్యకర్తకు అన్యాయం జరిగింది: ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం, ఏప్రిల్ 08:** జనసేన కార్యకర్త శ్రీపతి వెంకటాచలం నిర్మిస్తున్న ఇంటిని మచిలీపట్నం మున్సిపల్ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందించారు. కొబ్బరితోటలో శ్రీపతి వెంకటాచలం నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(బుధవారం) బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారులు అత్యుత్సాహంతోనే మా కార్యకర్త శ్రీపతి వెంకటాచలంకు అన్యాయం జరిగింది. ఎంపీగా కాకుండా ఓ జనసేన కార్యకర్తగా శ్రీపతి వెంకటాచలంకు నేను అండగా నిలుస్తాను. కూల్చివేసిన ఇంటి స్థానంలో నా సొంత ఖర్చుతో మళ్లీ నిర్మాణం చేయిస్తాను. ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న సివిల్ వివాదాన్ని హ్యాండిల్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఏకపక్ష నిర్ణయంతో అధికారులు మా కార్యకర్త ఇంటిని కూల్చి వేశారు. దీన్ని వైసీపీ వాళ్లు రాజకీయం చేయడం సిగ్గుచేటు. వైసీపీ వాళ్లు ఆరోపిస్తున్నట్టు మా కూటమిలో ఎటువంటి విభేదాలు లేవు' అన్నారు.

# హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి: సీఎం చంద్రబాబుకు ఏపీ బీజేపీ చీఫ్ లేఖ

**అమరావతి, ఏప్రిల్ 08:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం హోం గార్డులు.. విధి నిర్వహణలో భాగంగా పోస్టింగ్ కారణంగా తమ సొంత ఊళ్లకు దూరంగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సేవలందిస్తుండగా.. వారి కుటుంబాలు తెలంగాణలో నివసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 200 మంది హోం గార్డులు ప్రస్తుతం ఏపీలో పని చేస్తున్నారని వివరించారు. అందువల్ల వారు తీవ్ర వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



దీనితోపాటు నైతిక స్థైర్యాన్ని సైతం వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడుకు చెందిన జాలర్లు బోట్లు ద్వారా చొచ్చుకొచ్చి స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ రెండు సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ లేఖ ద్వారా తీసుకెళ్లారు. ఈ లేఖను ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ బుధవారం అమరావతిలో విడుదల చేశారు. పరస్పర ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య బదిలీకి వీలు కల్పించడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోం గార్డుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అదే విధంగా పొరుగున ఉన్న తమిళనాడులోని కడలూరు, కారేకల్‌కు చెందిన జాలర్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, బాపట్ల ప్రాంతాలకు వచ్చి స్థానిక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ లేఖలో సీఎం చంద్రబాబుకు మాధవ్ వివరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఇప్పటికే పలు సంఘటనలు అక్కడ జరిగాయని తెలిపారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు స్పీడు బోట్లతో ఆంధ్ర తీర ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు.ఈ ఏడాది మార్చిలో నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు జాలర్ల గుర్తు చేశారు.

# బుమ్రా వేసిన తొలి బంతినే .. సిక్సర్ కొట్టిన సూర్యవంశీ..



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో సత్తా చాటాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెంబేలెత్తించాడు. బుమ్రా వేసిన తొలి బంతినే అతను సిక్సర్‌గా కొట్టాడు. అనుకున్నట్లే యువ బ్యాటర్ వైభవ్ తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో 27 రన్స్ తేడాతో ముంబైపై ఆర్ఆర్ జట్టు గెలిచింది. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు సిక్సర్లు, ఓ ఫోర్ ఉన్నాయి.వర్షం వల్ల 11 ఓవర్లకు కుదిరించిన ఈ మ్యాచ్‌లో వైభవ్, జైస్వాల్ తొలి వికెట్‌కు 80 రన్స్ జోడించారు. ఫస్ట్ ఓవర్‌లో జైస్వాల్ 24 రన్స్ చేయగా, ఇక రెండో ఓవర్‌లో తొలి బంతినే సూర్యవంశీ సిక్సర్‌గా మలిచాడు. మేటి బౌలర్ బుమ్రా ఆ బంతిని 131 కిలోమీటర్ల వేగంతో వేశాడు. బుమ్రాను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్ నిర్భయంగా ఆ షాట్ ఆడాడు. మిడిల్ అండ్ లెగ్ లెన్త్‌లో పడిన ఆ బంతిని అవలీలగా మిడాన్ మీదుగా సిక్సర్ కొట్టాడు.ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సూర్యవంశీ రెండు సిక్సర్లు బాదడం గమనార్హం. ఇక బౌల్ట్, శార్దూల్ బౌలింగ్‌లో కూడా సిక్సర్లు దంచాడు. ఫస్ట్ బాల్‌నే సిక్సర్‌గా కొట్టిన తర్వాత బుమ్రా నవ్వుకుంటూ వెనుదిగి రిపోయాడు. ఇక ఆ ఓవర్‌లో నాలుగో బంతిని అతను బ్యాక్‌వర్డ్ లెగ్ స్క్వేర్ మీదుగా సిక్సర్ బాదాడు. బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ కొట్టడం వల్ల తనపై వత్తిడి తగ్గినట్లు జైస్వాల్ పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 32 బంతుల్లో 77 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 11 ఓవర్లలో ఆర్ఆర్ జట్టు 3 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేయగా, ఆ లక్ష్య చేధనలో ముంబై జట్టు 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 రన్స్ మాత్రమే చేసింది.

# చెన్నై సూపర్ కింగ్స్ కు భారీ ఉపశమనం పులి వచ్చింది



ఈ ఐపీఎల్ సీజన్ లో ఇప్పటివరకు బోణీ కొట్టని జట్లు అంటూ ఏవైనా ఉన్నాయంటే అవి చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్. ఈ రెండు జట్లు కూడా ఆడిన మ్యాచ్ లన్నీ ఓడిపోయాయి. చెన్నై మూడు, గుజరాత్ రెండింట్లో పరాజయం పాలయ్యాయి. తమ ప్రత్యర్థులకు రెండేసి చొప్పున పాయింట్లను ధారదాత్తం చేశాయి. గుజరాత్ టైటాన్స్ పరిస్థితి అటుంచితే ఈ వరుస ఓటములు చెన్నై సూపర్ కింగ్స్ ను మాత్రం తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. హేటర్స్ కు ట్రోలింగ్ స్టఫ్ ను అందించాయి.ఇప్పుడీ పరిస్థితికి బ్రేక్ పడే అవకాశాలు లేకపోలేదు. దీనికి కారణం- ఈ సీజన్ లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని డెవాల్డ్ బ్రేవిస్ జట్టుకు అందుబాటులోకి రానున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఆడే తదుపరి మ్యాచ్ నాటికి ఫిట్ నెస్ సాధించడం లాంఛనమే కానుంది. ఈ నెల 11వ తేదీన ఢిల్లీ కేపిటల్స్ తో మ్యాచ్ ఆడనుందీ జట్టు. ఢిల్లీ కేపిటల్స్ సెకెండ్ హోమ్ గ్రౌండ్ లక్నో స్టేడియం దీనికి వేదిక. సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.ఈ మ్యాచ్ నాటికి తాను జట్టుకు అందుబాటులో ఉండబోతోన్నానని డెవాల్డ్ బ్రేవిస్ వెల్లడించాడు. ఆ మ్యాచ్ ఆడబోయే తుదిజట్టులోకి తన పేరును పరిశీలనలోకి తీసుకోవాలని మేనేజ్మెంట్ కు విజ్ఞప్తి చేశాడు. వరుస ఓటములతో సతమ తమవుతున్న సీఎస్కేకు ఇది భారీ ఊరట నిస్తోంది. పక్కటెముకల్లో గాయం కారణంగా ప్రారంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడీ సౌతాఫ్రికన్ బ్యాటర్. ఇప్పుడు పునరాగమనం చేయ నున్నాడు.అయిదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సీఎస్కే. ప్రస్తుత సీజన్‌లో తొలి మూడు మ్యా చ్‌లలో ఓటమి పాలైంది. ధోని, బ్రెవిస్ లేకపోవడంతో టీమ్ బ్యాటింగ్ ఆర్డర్ బలహీనపడింది. అనుభవజ్ఞుడైన ధోనీ జట్టులో లేకపోవడం కొంత ప్రతికూలంగా పరిణమిం చింది. కేప్టెన్ గా రుతురాజ్ గైక్వాడ్ విఫల మౌతున్నాడు. ఒత్తిడిని ఎదుర్కొం టోన్నాడు. సరైన నిర్ణయాలు తీసుకోలే కపోతు న్నా డు. 44 ఏళ్ల ధోని కండరాల గాయం నుండి పూర్తిగా కోలుకుం టున్నాడని

# భారీగా లాభపడ్డ స్టాక్ మార్కెట్.. ఒక్క రోజే రూ.17 లక్షల కోట్ల లాభం



ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం భారతీయ స్టాక్ మార్కెట్‌కు లాభాలపంట పండించింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు తెచ్చిపెట్టింది. బుధవారం, ఎస్ అండ్ పీ బీఎస్‌ఈ సెన్సెక్స్ ఏకంగా 2,946.32 పాయింట్లు లాభపడి, 77,562.90 పాయింట్ల వద్ద ముగిసింది. అలాగే, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా ఏకంగా 873.35 పాయింట్లు పెరిగి, 23,997.35 పాయింట్ల వద్ద ముగిసింది. ఏకంగా ఈ ఒక్కరోజే 4 శాతం లాభాలతో మదుపర్ల సంపద రూ.17.1 లక్ష కోట్ల వరకు పెరిగింది.దీంతో మొత్తం మార్కెట్ విలువ రూ.445.8 లక్షల కోట్లకు చేరింది. ఉదయం ప్రారంభం నుంచి మార్కెట్ లాభాల్లోనే నడిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,627.15 కోట్ల గరిష్టాన్ని తాకింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 24,025.15 పాయింట్ల గరిష్ట స్థాయికి చేరింది. ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గనుండటం వంటి పరిణామాలు మార్కెట్‌కు అనుకూలంగా మారాయి. అలాగే, కీలక వడ్డీ రేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచడం కూడా కలిసొచ్చింది. ఇండియన్ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్లు కూడా ఈ రోజు లాభాల బాటపట్టాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి 6 శాతం, జపాన్ నిక్కీ 5 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 3 శాతం లాబపడ్డాయి.మరోవైపు డాలర్‌తో రూపాయి మారక విలువ 47 పైసలు పెరిగి, 92.59 వద్ద కొనసాగుతోంది. కాల్పుల విరమణ ఒప్పందంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా భారీగా తగ్గిపోయాయి. అంతకుముందు రోజు బ్యారెల్ క్రూడాయిల్ ధర దాదాపు 109 డాలర్ల వద్ద ఉండగా, బుధవారం భారీగా తగ్గి 94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ టీమ్ మారబోతున్నాడా



గతేడాది ఐపీఎల్‌రాజస్థాన్ రాయల్స్ ద్వారా ఇండియన్ క్రికెట్ లీగ్ లోకి అడుగుపెట్టిన బీహార్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ ఏడాది ఐపీఎల్ లోనూ తన దూకుడు కొనసాగిస్తున్నాడు. దీంతో అతన్ని టీమ్ ఇండియాలోకి తీసుకోవాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ ఒకరు వైభవ్ భవిష్యత్తుపై సంచలన జోస్యం చెప్పాడు. అతను ఐపీఎల్ లో టీమ్ మారబోతున్నట్లు వెల్లడించాడు.

15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై మాజీ భారత క్రికెటర్ జతిన్ పరంజపే సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. ఇందులో "వైభవ్ సూర్యవంశీ ఈ రాత్రి తన భవిష్యత్ జట్టుతో ఆడుతాడని పోస్ట్ చేశాడు. తాజాగా ముంబై ఇండియన్స్ తో ప్రస్తుతం వైభవ్ ఆడుతున్న రాజస్థాన్ రాయల్స్ ఆడటం, అందులో అతను టాప్ షాట్లతో అలరించడం, తన జట్టు గెలవడం కూడా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ కు ముందు పరాంజపే పెట్టిన పోస్టు చర్చనీయాంశంగా మారింది.

వైభవ్ సూర్యవంశీ ఇలా ముంబై ఇండియన్స్ లోకి వెళ్లాడంటూ పరాంజపే ఇచ్చిన సంకేతం వెనుక ఓ కీలక కారణం ఉంది. ముంబై ఫ్రాంచైజీ దేశీయ ఆటగాళ్ల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంలో ముందుంది. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా (2013), హార్దిక్ పాండ్యా (2015), కృనాల్ పాండ్యా (2016), సూర్యకుమార్ యాదవ్ (2012), ఇషాన్ కిషన్ (2018), తిలక్ వర్మ (2022) వంటి ఆటగాళ్లంతా ఆ జట్టు నుంచే ఉన్నత స్థాయికి ఎదిగారు. దీన్ని బట్టి సూర్యవ ంశీని తమ తదుపరి స్టార్‌గా అభిమానులు, నిపుణులు ఊహిస్తున్నారు.

2024లో రాజస్థాన్ రాయల్స్ వైభవ్ ను ?1.1 కోట్లకు కొనుగోలు చేసింది. 2025 ఐపీఎల్‌లో వైభవ్ దుమ్మురేపాడు. గుజరాత్ టైటాన్స్‌పై 38 బంతుల్లో 101 పరుగులు చేసి, పురుషుల టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో సెంచరీ సాధించాడు. అతని 35 బంతుల్లో సెంచరీ ఐపీఎల్ చరిత్రలో రెండో వేగవంతమైనది. గౌహతిలో తాజాగా ముంబై పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కొన్న తర్వాత సూర్యవంశీపై ప్రచారం మరింత ఊపందుకుంది. టీమిండియా టాప్ పేసర్‌ను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్.. తొలి బంతికే లాంగ్-ఆన్ మీదుగా సిక్స్ బాదాడు. కొద్దిసేపటి తర్వాత అద్భుతమైన పుల్ షాట్‌తో మరో సిక్స్ కొట్టి, 14 బంతు

# 'మా జట్టులోని ఆటగాళ్ల కారణంగానే మ్యాచ్ ఓడిపోయాం': హార్దిక్ పాండ్యా



ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ వరుసగా రెండో పరాజయాన్ని మూట గట్టుకుంది. మంగళవారం రాజస్థాన్ రాయల్స్ చేతిలో 27 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచులో తమ ఓటమికి తమ బౌలర్లే ప్రధాన కారణం అని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వ్యాఖ్యానించాడు. బౌలర్లు మెరుగ్గా రాణించి ఉంటే ఫలితం ఇంకోలా ఉండేదని మ్యాచ్ అనంతరం చెప్పాడు.14 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎల్ సీజన్‌లో ఆరంభ మ్యాచ్ గెలిచి ఊపుమీద కనిపించిన ముంబై ఇండియన్స్.. ఆ తర్వాత వరుస ఓటములు చవిచూసింది. తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై గెలిచిన ఆ జట్టు.. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఓడిపోయింది. తాజాగా మంగళవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. జట్టు నిండా స్టార్లు ఉన్నప్పటికీ సమష్టిగా రాణించలేకపోవడం ఆ జట్టుకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమి తర్వాత ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడాడు. ఓటమికి గల కారణాలను వెల్లడించాడు. బౌలర్ల వైఫల్యం కారణంగానే తాము ఓడిపోయినట్లు చెప్పాడు. "రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో మా జట్టు (ముంబై ఇండియన్స్) ఓటమిలో బ్యాటర్ల తప్పేం లేదు. లక్ష్యం ఎక్కువగా ఉండటంతో మొదటి బంతి నుంచే మాకు భారీ షాట్లు ఆడాల్సి వచ్చింది. అయితే, మేం బౌలింగ్‌లోనే సరిగ్గా రాణించలేదు. నాతో సహా మా బౌలింగ్ బృందం మొత్తం విఫలమైంది. ఈ మ్యాచ్ ఓటమికి బౌలింగ్ యూనిట్‌దే బాధ్యత. కనీసం 5 బంతులైనా సిక్సర్లు వెళ్లకుండా కట్టడి చేయాల్సింది. అదే జరిగితే మేం పోరాడేందుకు అవకాశం ఉండేది" అని హార్దిక్ పాండ్యా అన్నాడు.ఇదే సమయంలో రాజస్థాన్ రాయల్స్ జట్టును కూడా ప్రశంసించాడు. "రాజస్థాన్ రాయల్స్ జట్టు గొప్పగా ఆడింది. ఆ జట్టు ఓపెనర్లు తొలి 2 ఓవర్లలోనే మ్యాచ్‌ను మా నుంచి లాగేసుకున్నారు. ఆ తర్వాత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేందుకు మేం ప్రయత్నించాం. కానీ అప్పటికే వెనకబడిపోయాం" అని ముంబై ఇండియన్స్ కెప్టెన్ వ్యాఖ్యానించాడు.

ఐపీఎల్ 2026లో భాగంగా మంగళవారం ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. గువహటి వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 3 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 123 పరుగులకు పరిమితం అయింది. దీంతో 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ పాయింట్స్ టేబుల్‌లో ఏడో ప్లేసులో ఉంది.

రాజస్థాన్‌తో మ్యాచులో దీపక్ చాహర్ ఒకే ఒక్క ఓవర్ వేసి 22 రన్స్ సమర్పించుకున్నాడు. బుమ్రా 3 ఓవర్లలో 32, బౌల్ట్ ఒక ఓవర్‌లో 22 రన్స్, శార్దూల్ ఠాకూర్ 2 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చారు. హార్దిక్ పాండ్యా 2 ఓవర్లు వేసి 17 రన్స్ ఇచ్చాడు. ఘజన్‌ఫర్ 2 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చాడు.

## 'బుమ్రానే కొట్టాడు.. ఇంకెందుకు ఆలస్యం' వైభవ్ సూర్యవంశీని వెంటనే టీమిండియాలోకి తీసుకోవాలంటూ పఠాన్ డిమాండ్



ఐపీఎల్ సెన్సేషనల్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీని వెంటనే టీమిండియాలోకి తీసుకోవాలని ఇర్ఫాన్ పఠాన్ డిమాండ్ చేశాడు. ప్రపంచ మేటి బౌలర్లలో బుమ్రా నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాడని.. అలాంటి బౌలర్‌నే చెప్పి మరీ సిక్స్ కొట్టిన ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ అంటూ కీర్తించాడు. ఇంకో 20 ఏళ్ల పాటు ఆడగల సామర్థ్యం ఉన్న వైభవ్ సూర్యవంశీకి టీమిండియా క్యాప్ అందించాలంటూ సూచించాడు. బుమ్రా వేసిన మూడు బంతుల్లో రెండు సిక్సర్లు బాదడం మామూలు విషయం కాదన్నాడు.ఐపీఎల్ యువ సంచలనం, మిస్టర్ బాస్ బేబీ వైభవ్ సూర్యవంశీ ఆటకు ప్రపంచ స్థాయి ఆటగాళ్లు ఫిదా అయిపోయారు. ఐపీఎల్ 2025లో అరగేంట్రం చేసిన వైభవ్ అదే సీజన్‌లో సెకండ్ ఫాస్టెస్ట్ ఐపీఎల్ సెంచరీ బాది సెన్సేషనల్ అయ్యాడు. ఐపీఎల్ 2026లో కూడా తొలి మ్యాచ్‌లోనే 15 బంతుల్లో 50 పరుగులు చేసి షాక్ ఇచ్చాడు. ఇక ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో తొలి బంతికే సిక్స్ బాది క్రికెట్ ప్రపంచం తన వైపు తిరిగేలా చేశాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో బెస్ట్ బౌలర్‌గా ఉన్న జస్ప్రీత్ బుమ్రాను తొలి బంతికే సిక్సర్ బాది తన కోరిక తీర్చుకున్నాడు వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ ఐపీఎల్‌లో బుమ్రా బౌలింగ్‌లో తొలి బంతికే సిక్స్ బాదాలనే కోరిక ఉందని చెప్పిన వైభవ్.. గువాహటి మ్యాచ్‌లో అది తీర్చేసుకున్నాడు. అదే ఓవర్‌లో మూడు బంతుల్లోనే రెండు సిక్సర్లు బాది అందర్నీ షాక్ చేసేశాడు.రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ ముంబైపై కేవలం ఆరంభాన్ని ఇచ్చాడు.

## ఫ్యాన్స్‌కి గుదిబండలాంటి న్యూస్.. చెపాక్‌లో నెక్ట్స్ మ్యాచ్‌కి కూడా ధోనీ దూరం



సీఎస్కే తల ఎంఎస్ ధోనీ ఎప్పుడెప్పుడు గ్రౌండ్‌లో అడుగుపెడతాడో అని ఎదురు చూస్తున్న అభిమానులకు మళ్లీ బ్యాడ్ న్యూసే అని చెప్పొచ్చు. కాలి కండరాల గాయం కారణంగా మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమైన ధోనీ.. చెపాక్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌కి అందుబాటులోకి వస్తాడని అందరూ అనుకున్నారు. కానీ.. ఆ మ్యాచ్‌కి కూడా ధోనీ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ధోనీ పూర్తిగా కోలుకోవడానికి మరో వారం రోజులు సమయం పట్టనుందని క్రిక్‌బజ్ వెల్లడించింది.ఎంఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్స్ ఈ సీజన్‌లో ఒక్క విజయం కోసం వెంపర్లాడుతున్నారు. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓటమిపాలయింది. ఐపీఎల్ 2008 నుంచి 2023 వరకు ధోనీ కెప్టెన్సీలో తిరగులేని జట్టుగా ఉన్న సీఎస్కే.. ధోనీ కెప్టెన్‌కి గుడ్ బై చెప్పిన తర్వాత నుంచి దారుణంగా విఫలమైంది. మ్యాచ్‌లు ఓడినా కనీసం ధోనీని అయినా చూద్దామనుకున్న సీఎస్కే ఫ్యాన్స్‌కి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది.

కాలి కండరాల సమస్యతో ఐపీఎల్ 2026కి రెండు వారాల పాటు దూరమైన ధోనీ, చెపాక్ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌తో ఎంట్రీ ఇస్తాడని అందరూ అను కున్నారు. ఆ మేరకే ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోలు.. భారీ షాట్లతో సిక్సర్లు కొట్టే వీడియోలు నెట్టింట హల్‌చల్ కూడా చేశాయి. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌తో ఎంట్రీ గ్యారెంటీ అని అందరూ అనుకున్నారు.

# ముంబై ఇండియన్స్ కొంపముంచిన బుడ్డోడు



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు మరో ఘోర పరాజయం ఎదురైంది. మంగళవారం గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన రాజస్థాన్ రాస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది. యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఊచకోత మ్యాచ్‌ను ఏకపక్షం చేయగా.. బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో రాజస్థాన్ విజయలాంఛనాన్ని పూర్తి చేశారు.వర్షం అంతరాయంతో 3 గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించగా.. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. యశస్వి జైస్వాల్(32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(14 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 39) దూకుడుగా ఆడాడు.ముంబై ఇండియన్స్ బౌలర్లలో అల్లా మొహమ్మద్ గజన్‌ఫర్(2/21) రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ పడగొట్టాడు. వైభవ్ సూర్యవంశీ ధాటికి జస్ప్రీత్ బుమ్రా కూడా తేలిపోయాడు. 3 ఓవర్లు వేసిన బుమ్రా 32 పరుగులు సమర్పించుకొని ఒక్క వికెట్ తీయలేకపోయాడు. బుమ్రా బౌలింగ్‌లో మూడు బంతుల్లో వైభవ్ రెండు సిక్స్‌లు బాదడం గమనార్హం. అనంతరం ముంబై ఇండియన్స్ 11 ఓవర్లలో 7 వికెట్లకు 120 పరుగులే చేసి ఓటమిపాలైంది. షెర్ఫన్ రూథర్‌ఫోర్డ్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 25), నమన్ ధీర్(12 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో రవి బిష్ణోయ్, నంద్రే బర్గర్, సందీప్ శర్మ రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే ఒక వికెట్ తీసాడు.బుడ్డోడే ముంచాడు..వర్షం కారణంగా పిచ్‌పై కవర్లు కప్పి ఉంచడంతో వికెట్ బ్యాటింగ్‌కు కష్టంగా ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ రాజస్థాన్ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి తొలి బంతి నుంచే ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డారు. దీపక్ చాహర్ వేసిన తొలి ఓవర్‌లోనే ఓ సిక్సర్‌తో పాటు నాలుగు బౌండరీలు బాదిన యశస్వి జైస్వాల్ 22 పరుగులు పిండుకోగా.. బుమ్రా బౌలింగ్‌లో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న మూడు బంతుల్లో 2 సిక్స్‌లు బాదాడు. 15 ఏళ్ల వైభవ్ మొత్తం ఐదు సిక్సర్లతో ముంబై బౌలర్లను ఊచకోత కోసాడు.

యశస్వి జైస్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 30 బంతుల్లో 80 పరుగులు జోడించి మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు.

వైభవ్ ఔటైనా..

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని చూశా.. ట్రెండింగ్‌లో పవన్ కల్యాణ్, బాబీ సెల్ఫీ




టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ డైరెక్టర్లలో ఒకరు బాబీ. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి లీడింగ్ హీరోలతో సినిమాలు చేసి వన్ ఆఫ్ ది టాప్ డైరెక్టర్లలో ఒకరిగా నిలిచారు. బాబీ, పవన్ కల్యాణ్‌తో సర్దార్ గబ్బర్ సింగ్ సినిమా చేశాడని తెలిసిందే. అయితే ఈ ఇద్దరు ఒక చోట కలిసి సందడి చేసిన స్టిల్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. పవన్ కల్యాణ్‌ను కలిసిన సందర్భాన్ని తెలియజేస్తూ బాబీ ఎక్స్‌లో పెట్టిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఆయనను కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం..ఆయనతో పనిచేసిన టైంలో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్లేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఖుషిలా కనిపించారు..రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూసాం.. కానీ అన్ని సౌకర్యాలని వొదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు. అక్కడ ఉన్నంత సేపూ ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను.

చివరగా ఒక్క మాట చెబుతున్నాను. జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం... జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను.. జైహింద్.. అంటూ పవన్ కల్యాణ్‌తో దిగిన సెల్ఫీని షేర్ చేశాడు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతుండగా.. ఇద్దరూ మరో సినిమా కోసం ఏమైనా రెడీ అవుతున్నారా..? ఏంటి అనే చర్చ మొదలైంది. మరి ఈ ఇద్దరి కాంబోలో సినిమా వస్తే మూవీ లవర్స్‌తోపాటు అభిమానులకు పండగే అని చెప్పాలి. ఇద్దరు కలవడం వెనుకున్న సీక్రెట్ ఏంటనేది తెలియాల్సి ఉంది.

# 'ది ప్యారడైజ్' ఫస్ట్ సింగిల్ సంచలనం.. 100 మిలియన్ వ్యూస్‌తో రికార్డు సృష్టించిన 'ఆయా షేర్'


నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న మాస్ పీరియడ్ డ్రామా 'ది ప్యారడైజ్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా విడుదలైన మొదటి సింగిల్ 'ఆయా షేర్' సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఈ పాట విడుదలైన కొద్ది రోజుల్లోనే 100 మిలియన్ వ్యూస్ మార్క్‌ను దాటి అరుదైన రికార్డు సృష్టించింది. సినిమా విడుదలకు ముందే ఈ స్థాయి వ్యూస్ సాధించడం విశేషం. ముఖ్యంగా నాని కెరీర్‌లోనే సినిమా రిలీజ్ కాకముందే 100 మిలియన్ వ్యూస్ దాటిన తొలి పాటగా 'ఆయా షేర్' నిలిచింది.ఇంకా ఒక విశేషం ఏమిటంటే, అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న ట్రాక్‌లలో ఇది ఒకటిగా నిలవడం. దీంతో ఈ పాట మ్యూజిక్ చార్ట్‌లను షేక్ చేస్తోంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన మాస్ బీట్స్ ఈ పాటకు ప్రధాన




బలం కాగా, నాని ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ పాటలోని హుక్ స్టెప్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో అభిమానులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ స్టెప్‌ను రీక్రియేట్ చేస్తూ వీడియోలు షేర్ చేస్తున్నారు. దీంతో 'ఆయా షేర్' మరింత వైరల్ అవుతోంది.

ఈ పాటను భారీ సెట్‌లో, స్లమ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో రిచ్‌గా చిత్రీకరించారు. విజువల్స్‌లో నాని రగ్గడ్ లుక్, హై-ఎనర్జీ బీట్స్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతూ మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇక 'ది ప్యారడైజ్' చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో హైప్ పెరిగిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో అన్న ఆసక్తి సినీ ప్రియుల్లో నెలకొంది. 'ఆయా షేర్' సాంగ్ సక్సెస్‌తో 'ది ప్యారడైజ్'పై అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్‌కు ముందే రికార్డులు సృష్టిస్తున్న ఈ సినిమా, విడుదలైన తర్వాత కూడా అదే జోరు కొనసాగిస్తుందా అనేది చూడాలి.

# ఐకాన్ స్టార్‌కు గీతా ఆర్ట్స్ స్పెషల్ గిఫ్ట్.. అదిరిపోయే బర్త్‌డే మ్యాషప్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చింది. బన్నీ సినీ ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఒక ప్రత్యేక మ్యాషప్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. "సినిమా స్థాయిని నిశ్శబ్దంగా పెంచుతూ, తనకంటూ ఒక ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న మనిషి" అంటూ గీతా ఆర్ట్స్ అల్లు అర్జున్‌ను ఆకాశానికెత్తుతూ ఈ వీడియోను పంచుకుంది. ఈ మ్యాషప్‌లో బన్నీ తొలి చిత్రం నుంచి జాతీయ అవార్డు తెచ్చిపెట్టిన 'పుష్ప' వరకు ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు, సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు మాస్ డైలాగ్స్‌ను అద్భుతంగా పొందుపరిచారు. కేవలం సినిమా క్లిప్పింగ్స్ మాత్రమే కాకుండా, అల్లు అర్జున్ కష్టపడే తత్వం గురించి సినీ రంగంలోని ప్రముఖులు గతంలో చెప్పిన మాటలను కూడా ఇందులో జోడించడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో 'నేషనల్ అవార్డ్ విన్నర్' హ్యాష్‌ట్యాగ్‌తో వైరల్ అవుతోంది.

# బన్నీ-లోకేష్ కాంబోపై భారీ అంచనాలు.. షూటింగ్‌కు రెడీ అవుతున్న క్రేజీ ప్రాజెక్ట్




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రిమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం, అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ వీడియో ప్రేక్షకుల్లో అంచనాలను అమాంతం పెంచేసింది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్ ఉన్న క్రేజ్ దృష్ట్యా, ఈ సినిమాలో అల్లు అర్జున్‌ను ఆయన ఎలా చూపిస్తారు? అనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరిగింది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా లోకేష్ కనగరాజ్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "నా హీరో అల్లు అర్జున్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. మీతో కలిసి చేస్తున్న ‌ాూ23, ాఖ7 ప్రయాణం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నాను. షూటింగ్ ప్రారంభించి, మన ఇద్దరికీ ఇది ఒక మరువలేని అనుభవంగా మార్చడానికి ఎదురు చూస్తున్నాను" అంటూ ఆయన పేర్కొన్నారు. అల్లు అర్జున్‌ను "నా హీరో" అని సంబోధించడం అభిమానులను మరింత ఉత్సాహానికి గురిచేసింది. ఈ కామెంట్స్ ద్వారా సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందనే క్లారిటీ కూడా వచ్చింది.ఇక ప్రస్తుతం అల్లు అర్జున్ 'రాకా' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ ఇప్పటికే భారీ చర్చకు దారితీసింది. ఈ సినిమా 2027లో విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు, లోకేష్ కనగరాజ్‌తో చేయబోయే ఈ ప్రాజెక్ట్ కూడా అదే స్థాయిలో భారీగా తెరకెక్కనుంది. యాక్షన్, స్టైలిష్ ప్రెజెంటేషన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ అన్నీ కలిపి ఈ చిత్రం ఒక కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా, బన్నీ-లోకేష్ కాంబినేషన్‌పై ఉన్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. షూటింగ్ ప్రారంభం కాగానే ఈ సినిమా గురించి మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్ వెలువడే అవకాశముంది. అభిమానులు మాత్రం ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి వచ్చే ప్రతి అప్‌డేట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లకండి.. యువతకు రజనీకాంత్ హెచ్చరిక




డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లకండంటూ యువతను హెచ్చరించాడు తమిళ అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ రజనీకాంత్. చెన్నై విమానాశ్రయంలో బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన యువతను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత కాలంలో యువత పెడదోవ పడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన రజనీ, క్రమశిక్షణ లేని జీవితం నరకప్రాయమవుతుందని హెచ్చరించారు. యువత కేవలం సినిమాల్లోని స్టంట్లు, నటుల వేషధారణ చూసి ప్రభావితమై బైక్ రేసింగ్ వంటి ప్రమాదకర పనులకు పాల్పడటం సరికాదని, అది ప్రాణాపాయానికి దారి తీస్తుందని హితవు పలికారు. చదువుకోవాల్సిన వయసులో విద్యపై పూర్తి దృష్టి సారించి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, ఆల్కహాల్ వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే వ్యక్తిగత జీవితమే కాకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా చిన్నాభిన్న మైపోతాయని భావోద్వేగంగా మాట్లాడారు. చెడు అలవాట్లు ఉన్న స్నేహితులకు వీలైనంత దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు.ఇదే క్రమంలో తన తదుపరి సినిమాలపై స్పందిస్తూ, భారీ అంచనాలున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని వెల్లడించారు. అలాగే కమల్ హాసన్ నిర్మాణంలో, సిబి చక్రవర్తి దర్శకత్వంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ గురించిన విశేషాలను కూడా పంచుకుంటూ, తన పనిని తాను నిబద్ధతతో కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. యువత కేవలం సినిమాలను వినోదంగా మాత్రమే చూడాలని, నిజ జీవితంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని రజనీకాంత్ ఈ సందర్భంగా పిలుపునిచ్చాడు.

# 'రేస్ గుర్రం' రీ-రిలీజ్‌లో ఫ్యాన్స్ హంగామా.. థియేటర్లలో నిజమైన గుర్రాలతో బన్నీ ఫ్యాన్స్ రచ్చ



టాలీవుడ్‌లో స్టార్ హీరోల పుట్టినరోజు వేడుకలు ఇప్పుడు కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్నాయి. కేవలం కేక్ కటింగ్స్, బ్యానర్లకే పరిమితం కాకుండా, వారి బ్లాక్‌బస్టర్ సినిమాలను రీ-రిలీజ్ చేస్తూ అభిమానులు పండగ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ముఖ్యంగా థియేటర్లలో పాత సినిమాలను మళ్లీ విడుదల చేసి, అందులోని ఐకానిక్ సీన్స్‌ను రీక్రియేట్ చేస్తూ సెలబ్రేట్ చేయడం ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఈ క్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్ అయిన రేస్ గుర్రం సినిమాను మేకర్స్ మళ్లీ థియేటర్లలోకి తీసుకువచ్చారు. బన్నీ ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్, శృతి హాసన్ గ్లామర్, బ్రహ్మానందం కామెడీతో అప్పట్లో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ చిత్రం, రీ-రిలీజ్‌లోనూ అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తోంది.అయితే ఈసారి అభిమానులు చేసిన హంగామా మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగా, థియేటర్లకు నిజమైన గుర్రాలను తీసుకువచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. థియేటర్ బయట గుర్రాలపై స్వారీ చేస్తూ, బన్నీ పాటలకు డ్యాన్స్ చేస్తూ ఫ్యాన్స్ చేసిన సందడి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వినూత్న సెలబ్రేషన్ చూసిన కొందరు నెటిజన్లు ఆశ్చర్యపోతుండగా, మరికొందరు అభిమానుల క్రేజ్‌ను ప్రశంసిస్తున్నారు. థియేటర్ వద్దకు గుర్రాలను తీసుకురావడం వెరైటీ ఐడియా అయినప్పటికీ, ఇది కొంత వివాదానికీ దారితీస్తోంది.అల్లు అర్జున్‌పై అభిమానులు చూపిస్తున్న ఈ ప్రేమ, అభిమానం పీక్స్‌లో ఉందని కొందరు అంటున్నారు. బాక్సాఫీస్ వద్ద 'రేస్ గుర్రం'లా దూసుకుపోయిన ఈ సినిమా, ఇప్పుడు రీ-రిలీజ్‌లోనూ అదే జోష్‌ను కొనసాగిస్తూ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇక బన్నీ బర్త్ డే సందర్భంగా అట్లీ దర్శకత్వంలో చేస్తున్న మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ రివీల్ చేశారు. మనిషిలా సగం, మృగం లుక్‌లో సగం బన్నీ కనిపించడంతో ఈ మూవీ ఫ్యాన్స్‌కి మంచి ఫీస్ట్ అందించడం ఖాయం అంటున్నారు.


# కాక్‌టెయిల్ 2 నుంచి 'జబ్ తలక్' సాంగ్.. షాహిద్, కృతిలతో రష్మిక మందన్న సందడి




బాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'కాక్‌టెయిల్ 2' నుంచి తాజాగా క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాలోని మొదటి పాట 'జబ్ తలక్' ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. షాహిద్ కపూర్, కృతి సనన్ మరియు రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో ఈ ముగ్గురి క్రేజీ కాంబినేషన్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రీతమ్ స్వరపరిచిన ఈ పాటను అరిజిత్ సింగ్ మరియు అకాసా అద్భుతంగా ఆలపించగా, అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించారు.

ఈ పాట సమ్మర్ వెకేషన్, రోడ్ ట్రిప్ మరియు పార్టీ మూడ్‌ను తలపిస్తూ గతంలో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ 'తుమ్ హీ హో బంధు' వైబ్‌ను గుర్తు చేస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. హోమీ అదాజానియా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దినేష్ విజన్ తన మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గతంలో షాహిద్-కృతి జంట 'తేరీ బాతోం మే ఐసా ఉల్జా దియా'తో ఆకట్టుకోగా, ఇప్పుడు నేషనల్ క్రష్ రష్మిక కూడా తోడవడంతో ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీపై అందరి దృష్టి నెలకొంది. ఈ చిత్రం జూన్ 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# సినిమా పండగకు డేట్స్ ఫిక్స్.. 99, 100వ ఆస్కార్ వేడుకల షెడ్యూల్ విడుదల




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకునే ఆస్కార్ అవార్డుల వేడుకలకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కీలక ప్రకటన చేసింది. రాబోయే 99వ మరియు 100వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ తేదీలను అధికారికంగా ఖరారు చేస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, 99వ ఆస్కార్ వేడుకను 2027 మార్చి 14న, అలాగే ప్రతిష్టాత్మకమైన 100వ ఆస్కార్ వేడుకను 2028 మార్చి 5న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న ఈ రెండు వేడుకలు ఏబీసీ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే, 2029 నుంచి ఆస్కార్ చరిత్రలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డాల్బీ థియేటర్ వేదికను వదిలి, 2029 నుంచి లాస్ ఏంజిల్స్‌లోని పీకాక్ థియేటర్‌లో ఈ వేడుకలను నిర్వహించాలని అకాడమీ నిరయించింది. అంతేకాకుండా దశాబ్దాల పాటు కొనసాగిన టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌కు స్వస్తి పలుకుతూ, 2029 నుండి ఆస్కార్ వేడుకలను నేరుగా యూట్యూబ్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు. 2026-2027 అవార్డుల సీజన్‌కు సంబంధించి, 2026 ఏడాది పొడవునా విడుదలయ్యే సినిమాలు అవార్డులకు అర్హత పొందుతాయని, 2027 జనవరి 21న నామినేషన్లను ప్రకటిస్తామని చేసింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567